ఘనంగా కోటమైసమ్మ ఆలయ వార్షికోత్సవం

- ప్రత్యేక పూజలు చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్/ పొతంగల్, జూలై 1 : నగరంలోని కోటగల్లీలో ఉన్న కోట మైసమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై ఆలయంలో పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. అనంతరం అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. పొతంగల్ మండలంలోని హంగర్గలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దాతల సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సునీతావిజయ్ పటేల్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తైక్వాండో కలర్‌బెల్ట్ ప్రమోషన్ టెస్ట్

టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు

కంఠేశ్వర్, జూలై 1 : జిల్లాకేంద్రంలోని బస్వాగార్డెన్‌లో తైక్వాండో జనరల్ సెక్రటరీ మనోజ్ ఆధ్వర్యంలో తైక్వాండో కలర్‌బెల్ట్ ప్రమోషన్ టెస్ట్‌ను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైకియాట్రిస్ట్ డాక్టర్ విశాల్, తైక్వాండో చైర్మన్ బస్వా లక్ష్మీనర్సయ్య, అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడి అనాథాశ్రమానికి ఆర్థిక సాయం

కోటగిరి, జూలై 1: మండలంలోని ఎక్లాస్‌పూర్‌క్యాంప్‌లో ఉన్న గుమ్మడి ఫౌండేషన్ అనాథాశ్రమానికి జుక్కల్ మండలం లాడేగాం గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్వో శంకర్‌రావు పటేల్ రూ. 20వేలు అందజేశారు. ఆయనకు ఆశ్రమం మేనేజర్ మధుకర్ కృతజ్ఞతలు తెలిపారు.

హిందీ వికాస్ మంచ్ పరీక్షలో కేవీ విద్యార్థికి సిల్వర్‌మెడల్

కంఠేశ్వర్, జూలై 1 : అంతరాష్ట్రీయ హిందీ ఒలింపియాడ్ యోజన హిందీ వికాస్ మంచ్ 2022-2023 పరీక్షలో జిల్లాకేంద్రంలోని కేంద్రీయ విద్యాలయ విద్యార్థి ప్రతిభ కనబర్చాడు. ఇటీవల వెల్లడించిన ఫలితాలలో 5వ తరగతి చదువుతున్న ఇశాంక్ సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి ఇశాంక్‌ను సోమవారం అభినందించారు.

'సిబ్బంది పని తీరు మార్చుకోవాలి'

రెంజల్, జూలై 1: మండల పరిషత్ కార్యాలయంలో పని చేసే సిబ్బంది పనితీరు మార్చుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పందులు స్వైరవిహారం చేస్తున్నా సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారనిపై 'నమస్తేతెలంగాణ'లో సోమవారం కథనం ప్రచురితం కావడంతో ఎంపీడీవో శ్రీనివాస్ స్పందించారు. కార్యాలయ ఆవరణలోకి పందులు వస్తున్నా కనిపించడంలేదా అని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, విధులపై నిర్లక్ష్యం శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పూజాసామగ్రి దుకాణానికి వేలం

శక్కర్‌నగర్, జూలై 1: బోధన్ పట్టణంలోని ప్రముఖ శ్రీ చక్రేశ్వర శివమందిరంలో పూజాసామగ్రి విక్రయాల దుకాణానికి సోమవారం వేలం నిర్వహించారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి ఎన్.లక్ష్మణ్, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీరాం రవీందర్‌గుప్త, జూనియర్ అసిస్టెంట్ రాములు, సిబ్బంది సమక్షంలో వేలం కొనసాగించారు. బోధన్‌కు చెందిన టి.శంకర్ రూ.2.7లక్షలకు దుకాణాన్ని దక్కించుకున్నారు. ఈఒప్పందం రెండేండ్ల పాటు వర్తిస్తుందని అధికారులు వెల్లడించారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

ఆర్మూర్‌టౌన్/వేల్పూర్, జూలై1: ఆర్మూర్ మండలంలోని గోవిందపేట్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం కార్యాలయం ఆవరణలో ప్రత్యేక మహాజన సమావేశం మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ హాజరై మాట్లాడారు. రైతు భరోసా పథకం అమలు కోసం రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించడానికి ప్రత్యేక మహాజన సభ ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం రైతులు తమ అభిప్రాయాలను చెప్పారు. వేల్పూర్‌లోని సొసైటీ కార్యాలయంలో రైతుభరోసా పథకంపై రైతుల అభిప్రాయాలను సేకరించారు. డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ ఐదెకరాల భూమి ఉన్న ప్రతి రైతుకూ రైతు భరోసా అందించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంపై రైతులు ఏకీభవించారు. రైతుభరోసా పథకంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో ఇటీవల నిర్వహించిన సమావేశంలో రైతుల సమస్యలపై నివేదించామన్నారు.సొసైటీ కార్యవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్‌డే

నవీపేట్ దవాఖానలో జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్‌తోపాటు వైద్యులను సన్మానిస్తున్న సిబ్బంది

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జూలై 1 : జిల్లావ్యాప్తంగా వివిధ వైద్యశాలల్లో డాక్టర్స్‌డేను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. జిల్లాకేంద్రంలోని ఇందూర్ మదర్ హుడ్ దవాఖానలో డాక్టర్స్‌డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే నిర్వహించారు. నగరానికి చెందిన 16 మంది వైద్యులను, చార్టర్డ్ అకౌంటెంట్ యాదగిరిని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో సన్మానించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ శిక్షణ విభాగం పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగరాజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. కార్యక్రమంలో లయన్స్ పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం, పూర్వ రీజియన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, ఇందూర్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు లింబాద్రి, రవీంద్రనాథ్‌గుప్తా, జోన్ చైర్మన్ జీలకర విజయానంద్, పోగ్రాం చైర్మన్ కరిపె రవీందర్, మదర్ హుడ్ దవాఖాన డైరెక్టర్లు డాక్టర్ బొగ్గు రాజేశ్, డాక్టర్ తేజస్విని, పీఆర్వో చింతల గంగాధర్ పాల్గొన్నారు.

నవీపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్‌ను వైద్యశాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. డాక్టర్ తుకారాం రాథోడ్‌తోపాటు, డాక్టర్లు కావ్య, ప్రేమలత, సామ్రాట్ యాదవ్, అరవింద్ స్వామిని శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రజలకు అందుతున్న సేవలను డీఎంహెచ్‌వో అడిగి తెలుసుకున్నారు. నవీపేట్ సీహెచ్‌సీ స్థలంలో అక్రమ నిర్మాణ పనులపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. బాధ్యులపై కేసులు నమోదు చేయించాలని స్థానిక వైద్యాధికారులకు సూచించారు. బోధన్ పట్టణం రాకాసీపేట్‌లోని లయన్స్ కంటి దవాఖానలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో వైద్యులు కె.శ్రీనివాస్, జ్యోతి చవాన్, సరస్వతి, ఫిఫావత్, అబ్దుల్ రజాక్‌ను సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ కంటి దవాఖాన వ్యవస్థాపకుడు బసవేశ్వర్ రావు, చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ డిస్ట్రిక్ట్ క్యాబినేట్ సెక్రటరీ వై.శ్రీనివాస్ రావు, మాజీ కోశాధికారి కొడాలి కిశోర్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ శ్యామ్‌సుందర్ పహాడే తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో డీఐవో అశోక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, మెడికల్ ఆఫీసర్ ఫాతిమా ఫిర్దోస్‌ను వైద్య సిబ్బంది పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కృష్ణమూర్తి, అంగ్రూస్, సబ్‌యూనిట్ అధికారి సాయికుమార్ పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలో జీజీ ఫౌండేషన్ ప్రతినిధులు చార్టెడ్ అకౌంటెంట్లను సన్మానించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు లయన్ నివేదన్, సభ్యులు శ్రీనివాస్, సునీల్, కిషన్ తదితరులు పాల్గొన్నారు. మోర్తాడ్ సీహెచ్‌సీలో డాక్టర్లు లక్ష్మి, పూజను సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో సంజీవ్, గంగాధర్, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు. బాల్కొండ లోని ప్రభుత్వ దవాఖానలో వైద్యులను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. ముప్కాల్‌లోని డాక్టర్లను మండల లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొమ్ముల నర్సయ్య, సెక్రటరీ జక్కుల శ్రీనివాస్, ట్రెజరర్ గడ్డం సురేశ్ రెడ్డి, సభ్యులు తదితరుల పాల్గొన్నారు. నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లోని వైద్యులు ప్రవీణ్, నయన, విద్యాసాగర్, శ్రావణి, అమిత, జగదీశ్‌రాజ్, శివకేశ్, మహేశ్‌ను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు శౌరిబాబు, గోపీనాథ్, నాగయ్య, సురేశ్, సాయ రెడ్డి, గంగాధర్, రాజన్న, జగన్‌గౌడ్, చిన్నయ్య, ప్రసాద్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని కల్లెడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు ప్రకాశ్‌కుమార్, రామకృష్ణారావును సిబ్బంది సన్మానించారు. వైద్యసిబ్బంది ప్రవీణ్‌రెడ్డి, పద్మ, భాగ్యలక్ష్మి, వనిత, మహేశ్, కవిత, గంగామని, లక్ష్మి పాల్గొన్నారు. కోటగిరి గ్రామ పంచాయతీలో వైద్యురాలు సుప్రియతోపాటు సూపర్‌వైజర్లను లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ మాజీ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హన్మంతరావు, కార్యదర్శి కప్ప సంతోష్, సభ్యులు శివచరణ్, మాకాంత్, సందీప్, అమీర్ పాల్గొన్నారు. పొతంగల్ మండల కేంద్రంలోనీ పీహెచ్‌సీలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఆయుష్ ఆరోగ్య వైద్యాధికారిణి రాధిక, వైద్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. నర్సులు విద్య, ప్రవీణ్, ఫార్మాసిస్ట్ పురుషోత్తం, నాయకులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలో వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ప్రతినిధులు

డీఎస్ కుటుంబానికి మంత్రి మంత్రి సీతక్క పరామర్శ

డీఎస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి సీతక్క

ఖలీల్‌వాడి/ వినాయక్‌నగర్, జూలై 1 : పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు డి. శ్రీనివాస్ కుటుంబాన్ని మంత్రి సీతక్క సోమవారం పరామర్శించారు. జిల్లాకేంద్రంలోని డీఎస్ నివాసానికి వచ్చి ఆయన కుటుంబీకులను ఓదార్చారు.

డీఎస్ మృతికి బార్ అసోసియేషన్ సంతాపం

డీఎస్ మృతికి నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్ ఆధ్వర్యంలో సోమవారం సంతాపం ప్రకటించారు. అత్యవసర సమావేశం నిర్వహించి రెండు నిమిషాల పాటుమౌనం పాటించారు. డీఎస్ నిజామాబాద్ బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా సభ్యత్వం తీసుకున్నారని గుర్తుచేశారు.

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని చందూర్ జడ్పీటీసీ సభ్యుడు అంబర్ సింగ్, సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్, మండల నాయకులు తన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు.

చందూర్, జూలై 1

నేడు సమగ్ర వ్యవసాయంపై శిక్షణ

ముప్కాల్, జూలై 1: రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా మంగళవారం ఉదయం10 గంటలకు స్థానిక రైతు వేదికలో శాస్త్రవేత్తలతో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ముప్కాల్ వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర వ్యవసాయం, వరిలో నేరుగా విత్తే పద్ధతిపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం రైతుల సందేహాలపై శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తారని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **KURME PEDDA RAJANNA,** H.No.4-9/4, Bodepally, Balkonda, Nzb. now Changed my Surname/ name as **MEKALA PEDDA RAJANNA**
NTZ-340153

CHANGE OF NAME

★I, **SHENKURI LASUMBAI** H.No. 1-93, Surbiryal, Armoor, Nizamabad now Changed my Surname/name as **SHANKURI LASMAVVA**
NTZ-340153

CHANGE OF NAME

★I, **SHENKURI THIRUPATHI REDDY** H.No.1-93, Surbiryal, Armoor, Nizamabad now Changed my surname/name as **SHANKURI THIRUPATHI REDDY**
NTZ-340153

CHANGE OF NAME

★I, **CHITTALA SUGUNA** H.No.1-32/17, Choutpally, (M) Kammarpally, Dist.Nizamabad Changed my Surname as **CHITYALA SUGUNA W/o. CHITYALA RAJANNA**
NTZ-340153

CHANGE OF NAME

★I, **SHENKURI NARAYANA** H.No. 1-93, Surbiryal, Armoor, Nizamabad now Changed my Surname/name as **SHANKURI NARAYANA**
NTZ-340153

CHANGE OF NAME

★I, **CHITTALA KAVITHA** H.No.1-32/17, Choutpally, (M) Kammarpally, Dist.Nizamabad Changed my Surname as **CHITYALA KAVITHA W/o. CHITYALA DEVENDHAR**
NTZ-340153

WANTED

★**హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్** నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జిల్లాకేంద్రంలోని విశ్వోదయ పాఠశాలలో 2004-05లో పదోతరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని శ్రీలతాగార్డెన్ ఇందుకు వేదికైంది. 20 ఏండ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న చిన్ననాటి మిత్రులు భావోద్వేగానికి గురయ్యారు. ఆప్యాయంగా పలుకరించుకొని, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

– ఖలీల్‌వాడి, జూలై 1

వ్యవసాయ కార్మికుల సంరక్షణకు చట్టం తీసుకురావాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మండల నాయకులు

మోర్తాడ్/నందిపేట్, జూలై1: వ్యసాయ కార్మికులకు తక్కువ ఆదాయం, సరైన పనిలేని కారణంగా వారి కోసం సమగ్రచట్టం తీసుకురావాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరారు. కార్మికులకు సంబంధించిన మూడు నల్ల చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కితీసుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్ అంజనేయులకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో అశోక్, సారా సురేశ్, సత్తెక్క, కిషన్, ఆనంద్ పాల్గొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన రూ.12 వేల పింఛను హామీని అమలు చేయాలని అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. నందిపేట్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజలింగం, దేవన్న, గంగాధర్, కె.గంగాధర్, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

ఎస్‌బీఐలో వైద్యశిబిరం

శిబిరంలో పాల్గొన్న బ్యాంకు సిబ్బంది

ఖలీల్‌వాడి, జూలై 1 : నగరంలోని వినాయక్‌నగర్ వినాయక్‌నగర్‌లో ఉన్న ఎస్‌బీఐలో సోమవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 69వ స్టేట్ బ్యాంక్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించినట్లు బ్యాంకు సిబ్బంది తెలిపింది. బ్యాంకుకు వచ్చిన వినియోగదారులకు మెడికవర్ దవాఖాన వైద్యులు రక్త, కంటి పరీక్షలు నిర్వహించి, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ డీజీఎం బిజయ్ కూమర్ సాహూ, రీజినల్ మేనేజర్ కోలేటి మహేశ్వర్, మేనేజర్ ప్రేమ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీ, ఓపెన్ జిమ్ ప్రారంభం

ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ రమేశ్‌నాయక్, జడ్పీటీసీ గడ్డం సుమనారవిరెడ్డి

ఇందల్వాయి, జూలై 1 : మండలంలోని చంద్రాయన్‌పల్లిలో హెల్త్ సెంటర్, ఓపెన్ జిమ్‌ను ఎంపీపీ రమేశ్‌నాయక్, జడ్పీటీసీ గడ్డం సుమనారవిరెడ్డి సోమవారం ప్రారంభించారు. పీహెచ్‌సీని రూ. 5 లక్షలతో, ఓపెన్ జిమ్‌ను రూ. 7 లక్షలతో ఏర్పాటు చేశాని, నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆరెట్టి రఘు, పాశంకుమార్, కిషన్, సంజీవ్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి'

కోటగిరి, జూలై 1 : ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ వల్లపల్లి సునీతా శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ సమావేశపు హాలులో ఎంపీపీ సునీత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. అధికారులు నివేదికను మండల సభ్యులకు చదివి వినిపించారు. సుంకిని ఎంపీటీసీ సాయిలు, కోటగిరి ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాట్లాడుతూ.. కోటగిరి- పొతంగల్ ప్రధాన రహదారి వెంట ఉన్న వంతెనలకు ప్రహరీ లేక ప్రమాదకరంగా మారాయని అన్నారు. పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినా పట్టించుకోవడం లేదని, మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు నేల కొరిగినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ సూచించారు. రేపటితో ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యుల ఎంపీపీ పదవీకాలం ముగియనుండడంతో అధికారులు, సిబ్బంది వారిని సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగాధర్‌పటేల్, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే చర్యలు

కుండీలో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న సిబ్బంది

ఆర్మూర్‌టౌన్/భీమ్‌గల్, జూలై1: ఆర్మూర్ పట్టణంలోని నిజాంసాగర్ కాలువ పక్కన రోడ్లపై చెత్తాచెదారం వేయడంతో స్థానికులకు సోమవారం మున్సిపల్ కమిషనర్ రాజు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు వహించాలని చెప్పారు. రోడ్లపై చెత్తా చెదారం వేస్తే ఇంటి యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భీమ్‌గల్ మండలంలోని బెజ్జోరా, లింగాపూర్ గ్రామాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.సంతోష్ కుమార్ సోమవారం సందర్శించారు. బెజ్జోరాలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఇండ్లలోని కుండీల్లో ఎక్కువ రోజులుగా నిల్వ ఉంచిన నీటిని తొలగింపజేశారు. లింగాపూర్‌లో హరితహారం నర్సరీని సందర్శించారు. పారిశుద్ధ్యంపై సిబ్బంది సమీక్ష నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మంకీ ఫుడ్ కోర్ట్ పనులను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటే పనులు ప్రారంభించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

దోమలతో వచ్చే వ్యాధులపై అవగాహన

మోర్తాడ్, జూలై1: దోమలతో వ్యాపించే వ్యాధులు చికెన్ గున్యా, డెంగీ, మలేరియా, ఫైలేరియా, జపనీస్ ఎన్‌సెఫలైటీస్‌పై కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య విద్యా బోధకుడు కట్కం శంకర్ సోమవారం అవగాహన కల్పించారు. ఇండ్ల పరిసరాల్లో దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాయన్న, లక్ష్మీనర్సయ్య, నాగభూషణం, ఏఎన్ఎం స్వరూప, ఆశ కార్యకర్తలు సంధ్యారాణి, స్వరూప, సాగరిక, శోభ, నర్మద పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని తొలగించాలి

ఆర్మూర్‌టౌన్, జూలై1: మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో గడీగల్లి మలుపు వద్ద రోడ్డును ఆక్రమించి చేపట్టిన కట్టడాన్ని తొలగించాలని కోరుతూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యకు ఆ కాలనీవాసులు సోమవారం వినతిపత్రం అందజేశారు. గడీగల్లి మలుపు వద్ద ఓ వ్యక్తి ఇల్లు నిర్మించుకున్నాడని, రోడ్డు మార్గాన్ని ఆక్రమించి మెట్లు, వాకిలి ఏర్పాటు చేసుకున్నాడని పేర్కొన్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. సమస్య పరిష్కరించాలని కోరారు.

దోస్త్ అడ్మిషన్ స్పెషల్‌డ్రైవ్

మోర్తాడ్, జూలై1: మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సోమవారం దోస్త్ అడ్మిషన్లకు సంబంధించి స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. మోర్తాడ్ మండలంలోని దొన్కల్, గాండ్లపేట్, శెట్‌పల్లి, కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్, హాసాకొత్తూర్, చౌట్‌పల్లి, నాగాపూర్, ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్, గుమ్మిర్యాల్, దోంచంద, తడ్‌పాకల్, నాగేంద్రనగర్, బట్టాపూర్‌లో అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులు మోర్తాడ్ డిగ్రీ కళాశాలలో 'దోస్త్' ద్వారా అడ్మిషన్ పొందాలని కోరారు.

భూమి కబ్జా కాకుండా చూడాలని వినతి

ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న దగ్గి తులసమ్మ

ఇందల్వాయి, జూలై 1 : తన భూమిని అధికార పార్టీకి చెందిన నాయకుడు కబ్జా చేశాడని, తన భూమిని తనకు తిరిగి ఇప్పించాలని కోరుతూ మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన దగ్గి తులసమ్మ 'ప్రజావాణి'లో సోమవారం ఫిర్యాదు చేసింది. గత ప్రభుత్వం తమకు భూమిని కేటాయించిందని, గ్రామంలోని నిరుపేదల కోసం తాము ఆ భూమిని డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కోసం ఇచ్చామని పేర్కొన్నారు. ఆ భూమిలో ఎలాంటి నిర్మాణం చేపట్టకపోవడంతో ఖాళీగా ఉన్న తన స్థలాన్ని అధికార పార్టీ నాయకుడు కబ్జా చేశాడని వాపోయింది. తన భూమిని కాపాడాలని అధికారులను కోరుతూ ఫిర్యాదు చేసింది.

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ : యువకుడి మృతి

మోస్రా (చందూర్), జూలై 1 : మోస్రా మండలంలోని గోపూర్ శివారులో ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడు మృతిచెందిన ఘటన సోమవారం చోటు చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నుంచి బాన్సువాడ వైపు వెళ్తున్న బస్సుకు ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీ కొనడంతో రుద్రూర్ మండలం చిక్కడ్‌పల్లి గ్రామానికి చెందిన జెల్ల సాయి (18) మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమర్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

గోదావరిలో డీఎస్ అస్థికల నిమజ్జనం

రెంజల్, జూలై 1: పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ అస్థికలను సోమవారం ఆయన కుమారుడు మాజీ మేయర్ సంజయ్ కందకుర్తి వద్ద గోదావరి త్రివేణి సంగమంలో నిమజ్జనం చేశారు. డీఎస్ అంత్యక్రియలు ఆదివారం నిజామాబాద్‌లో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఎంపీ ధర్మపురి అర్వింద్ రానున్నట్లు అందిన సమాచారం మేరకు స్థానిక విలేకరులు, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, గ్రామ కార్యదర్శి సతీశ్‌చంద్ర నది వద్దకు చేరుకోగా వారిని మాజీ మేయర్ సంజయ్ నిరాకరించారు.

పొలం గట్టు పైనుంచి జారిపడి వ్యక్తి మృతి

చందూర్, జూల